రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

అధికారులతో మాట్లాడుతున్న వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా టౌన్, ఆగస్టు 6: రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. మండలంలోని వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు మంగళవారం ఆయన సాగునీరు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ.. వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో 30 వేల ఎకరాల వరి సాగుకు సాగు నీరు విడుదల చేసినట్లు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఆస్తి పంపిణీ చేయడం లేదని వృద్ధుడిపై దాడి

కొడుకు, కోడలు, మనవడిపై కేసు నమోదు

చింతకాని, ఆగస్టు 6: ఆస్తి పంపిణీ చేయడంలేదనే కారణంతో ఓ వృద్ధుడిపై అతడి కొడుకు, కోడలు, మనవడు దాడి చేసిన ఘటన చింతకాని మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని వందనం గ్రామానికి చెందిన ఏ.సీతారాములుకు కొంత ఆస్తి ఉంది. దానిని పంచి ఇవ్వాలని అతడు కొడుకు కృష్ణ, కోడలు ప్రమీల, మనవడు గణేశ్ ఎప్పటినుంచో అడుగుతున్నారు. అయినప్పటికీ ఆ వృద్ధుడు తన ఆస్తిని వారికి పంచి ఇవ్వడం లేదు. దీంతో మంగళవారం ఆ వృద్ధుడిపై కొడుకు, కోడలు, మనవడు దాడి చేశారు. చేతులతో కొట్టడం, దూషించడం, బెదిరించడం వంటివి చేశారు. దీంతో బాధిత వృద్ధుడు సీతారాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతడి కొడుకు, కోడలు, మనవడిపై ఎస్సై నాగుల్‌మీరా కేసు నమోదు చేశారు.

నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై కేసు

మామిళ్లగూడెం, ఆగస్టు 6: తనను రహస్యంగా పెళ్లి చేసుకొని మోసం చేశాడంటూ ఓ యువతి చేసిన ఫిర్యాదు మేరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన వ్యక్తిపై ఖమ్మం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ కథనం ప్రకారం.. ఖమ్మానికి చెందిన 28 ఏళ్ల యువతికి వివాహ పరిచయ వేదిక ద్వారా గోదావరిఖనికి చెందిన పాడెబోయిన ప్రవీణ్‌కుమార్ 2022లో పరిచయమయ్యాడు. ఈ క్రమంలో పెళ్లి చేసుకుంటానంటూ నమ్మించి ఆమెతో సహజీవనం చేశాడు. పెళ్లి చేసుకోవాలని ఆమె ఒత్తిడి చేయడంతో రహస్యంగా తాళికట్టాడు. ఆమె గర్భం దాల్చడంతో గర్భస్రావం చేయించేందుకు పలుమార్లు యత్నించాడు. ఆమె ఒప్పుకోకపోవడంతో దాడి చేశాడు. సదరు యువతి పాపకు జన్మనివ్వడంతో అప్పటి నుంచి కనిపించకుండా పోయాడు. నమ్మించి మోసం చేసిన అతడిపై యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఖమ్మం త్రీటౌన్‌లో సినీ ఫక్కీలో ఆటో చోరీ

ఖమ్మం రూరల్, ఆగస్టు 6: ఖమ్మం త్రీటౌన్‌లో ఆటో చోరీ ఘటన మంగళవారం సినీఫక్కీలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గుదిమళ్ల ప్రాంతానికి చెందిన ఉపేందర్ అనే వ్యక్తి ఆటో పడుపుతూ ప్రతిరోజు వాడుకకు నగరంలో పాలు పోస్తుంటాడు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం పంపింగ్ వెల్‌రోడ్‌లో పైఅంతస్తులో ఉన్నవారికి పాలు పోస్తుండగా.. గుర్తుతెలియని వ్యక్తి ముఖానికి ముసుగు కట్టుకొని వచ్చి ఆటోను దొంగిలించి పారిపోయాడు. అప్పటికే ఉపేందర్ ఆటో స్టార్ట్ అవుతున్న శబ్దం విని వెంటనే కిందకు పరుగెత్తాడు. అప్పటికే ఆ అజ్ఞాత వ్యక్తి ఆటోను తీసుకొని పారిపోయాడు. టీఎస్04యూ 0478 నెంబర్ గల తన ఆటోను ఆటోను గుర్తుతెలియని వ్యక్తి అపహరించాడంటూ బాధితుడు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'పారిశుధ్య పనుల్లో అలసత్వం వహించొద్దు'

కూసుమంచి, ఆగస్టు 6: గ్రామాల్లో పారిశుధ్య పనుల నిర్వహణలో అలసత్వం వహించొద్దని మండల ప్రత్యేకాధికారి, జిల్లా సివిల్ సప్లయిస్ ఆఫీసర్ గంటా శ్రీలత సూచించారు. పనుల నిర్వహణలో అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మండలంలో మంగళవారం పర్యటించిన ఆమె.. కూసుమంచి పంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండలంలో జరుగుతున్న పనుల గురించి ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

ఖమ్మం ఎంసీహెచ్‌లో తల్లిపాల వారోత్సవాలు

సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ఖమ్మం సిటీ/ ఖమ్మం వ్యవసాయం/ తిరుమలాయపాలెం, ఆగస్టు 6: జిల్లా సార్వజనీన వైద్యశాలలోని మాతాశిశు సంరక్షణ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. నగరంలోని పలు నర్సింగ్ కాలేజీల విద్యార్థినులకు తల్లిపాల ప్రాముఖ్యత వివరించి క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్ బహుమతులు అందజేశారు. అలాగే, ఖమ్మం 39వ డివిజన్ నిజాంపేట సెక్టార్‌లో జరిగిన తల్లిపాల వారోత్సవాలకు కేఎంసీ మేనేజర్ విజయానంద్ హాజరయ్యారు. తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణిలో తల్లిపాల వారోత్సవాలను ఐసీడీఎస్ అధికారులు నిర్వహించారు.

IN THE HIGH COURT JUDICATURE FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
I.A.NO. 1 OF 2024
IN
M.A.C.M.A.NO.705 OF 2018
BETWEEN
APPAM ANANDA RAO ...APPELLANT
AND
1).ORSU SRINIVASA RAO
2). BAJAJ ALLIANZA GENERAL INSURANCE COMPANY ...RESPONDENETS
To.
Orsu Srinivasa Rao S/o. Venkataiah, Occ : Owner of auto number AP28X 2740 R/o. H.No.9-117, Hanuman bazar, Wyra Po & mandal, Khammam District
Please take notice is in above case filed by my client Appam Ananda Rao before Hon'ble High Court for the State of Telangana at Hyderabad challenging the order passed in MVOP No. 944/2011 on the file of the motor vehicle Accidents claims tribunal at Khammam dated : 23-11-2017 the above case came for hearing before the Hon'ble High court for the state of Telangana on 26-07-2024 after hearing, the Hon'ble High Court, permitted to issue notice on you by way of paper publication in the NAMASTE TELANGANA Telugu daily news paper WYRA edition and posted to 23.08.2024 for your appearance in person or through your council before the Hon'ble High Court. If you are absent on the said date the matter will be decided on merits. This is for your information.
//by the order of the court//
CH. JANARDHAN REDDY
High Court Advocate
H.No.2-1-338, IInd floor OU Road, Nallakunta, Hyderabad-500044, Mob : 9948 154030

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఖమ్మం సీపీ కార్యాలయంలో..

ఖమ్మం అమరవీరుల స్తూపం వద్ద..

ఖమ్మం ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కాలేజీలో..

ఖమ్మం ఐసీడీఎస్ కార్యాలయంలో..

తెలంగాణ స్వాప్నికుడు జయశంకర్

ప్రొఫెసర్ జయంతి వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు

తెలంగాణ స్వాప్నికుడు ప్రొఫెసర్ జయశంకర్ అని ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పేర్కొన్నారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటిన జయశంకర్.. మలిదశ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా నిలిచారని గుర్తుచేశారు. స్వరాష్ట్రం కోసం, స్వరాష్ట్ర స్వేచ్ఛావాయువుల కోసం ఆయన అహర్నిశలూ పాటుపడ్డారని జ్ఞప్తికి తెచ్చారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, పార్టీలు, సంఘాలు, సంస్థల కార్యాలయాల్లో ఆయా విభాగాల బాధ్యులు మంగళవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటాలకు, విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. తెలంగాణ అస్తిత్వాన్ని తట్టిలేపిన జయశంకర్ సార్.. స్వరాష్ట్ర రూపశిల్పిగా నిలిచిపోయారని కొనియాడారు.

–నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, ఆగస్టు 6

సత్తుపల్లి: జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బెటాలియన్ అధికారులు

కారేపల్లిలో..

మధిరలో..

కూసుమంచిలో..

ఎర్రుపాలెంలో..

వేంసూరులో..

బోనకల్లులో..

కొణిజర్లలో..

టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో..

మధిరలో..

ముదిగొండలో..

తిరుమలాయపాలెంలో..

పెనుబల్లిలో..

కొణిజర్లలో..

దళితబంధు యూనిట్ల పరిశీలనను పూర్తిచేయాలి

అధికారుల సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మామిళ్లగూడెం,ఆగస్టు 6: చింతకాని మండలంలో మంజూరైన దళితబంధు యూనిట్ల పరిశీలన ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. దళితబంధు యూనిట్ల పురోగతిపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. చింతకాని మండలంలోని లబ్ధిదారుల యూనిట్లు, వారి స్థితిగతుల గురించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు. కొంతకాలం నడిచి ఫెయిలైన వాటిని గుర్తించి కారణాలు తెలుసుకోవాలన్నారు. విచారణ చేసి సమగ్ర నివేదికను వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. శిక్షణ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, ఎస్సీ కార్పొరేషన్ సహాయ ఈడీ నవీన్‌బాబు, దళితబంధు ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంపై కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అలాగే, ప్రతీ బుధవారం పాఠశాల భోజనం కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కలెక్టరేట్ గేట్ వద్ద నిర్మిస్తున్న బస్‌షెల్టర్‌ను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కలెక్టరేట్‌లో తాగునీటికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

విద్యా ప్రమాణాలు పెంచాలి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులకు సూచించారు. విద్యాశాఖ అధికారులతో కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరుపై దృష్టి సారించాలని సూచించారు. డీఈవో సోమశేఖరశర్మ, ఆర్ఎంవో రాజశేఖర్, ఏఎంవో రవికుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం

ఖమ్మం రూరల్ మండలం పెద్ద వెంకటగిరి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు గోకినపల్లి నాగమణిని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ మంగళవారం సన్మానించారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం పాఠశాలలో 11ఏళ్లపాటు విశిష్ట సేవలు అందించి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషిచేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె అనుభవాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

పెద్దాసుపత్రిలో సదరం శిబిరం

ఖమ్మం సిటీ, ఆగస్టు 6: దివ్యాంగులకు అర్హత పత్రాల జారీ నిమిత్తం జిల్లా సార్వజనీన వైద్యశాలలో మంగళవారం సదరం క్యాంపు నిర్వహించారు. మొత్తం 103 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 77 మందికి అర్హత లభించగా.. 29 మందిని తిరస్కరించారు. మీసేవా ద్వారా 160 మంది స్లాట్లు బుక్ చేసుకోగా.. 125 మంది హాజరయ్యారు. సదరం క్యాంపును వైద్యశాల పర్యవేక్షకుడు కిరణ్‌కుమార్ పర్యవేక్షించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మామిళ్లగూడెం, ఆగస్టు 6: ఖమ్మంలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎస్‌పీడీసీఎల్ టౌన్–2 ఏఏఈ తావుర్యా మంగళవారం తెలిపారు. ఎన్ఎస్‌పీ క్యాంపు 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

పీహెచ్‌సీలో ఫర్నీచర్ చోరీ

ముదిగొండ, అగస్టు 6: ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫర్నీచర్ చోరీకి గురైంది. సిబ్బంది కథనం ప్రకారం.. మంగళవారం ఉదయం పీహెచ్‌సీకి వచ్చిన సిబ్బందికి అక్కడి సామాన్లు చిందరవందర పడి కన్పించాయి. లోపలికి వెళ్లి చూడగా ఆస్పత్రి ఆవరణలో ఉండాల్సిన కుర్చీలు లేవు. దీంతో సోమవారం రాత్రి సమయంలో దొంగలు మొత్తం 16 కుర్చీలను చోరీ చేసినట్లుగా గుర్తించారు. కాగా, ఇటీవల కూడా కొందరు చోరులు ఆస్పత్రి గది తాళాలు పగలకొట్టి ఫ్యాన్లను చోరీ చేసిన విషయం విదితమే.

రేపు పంచాయతీ కార్మికుల సమ్మె

కారేపల్లి, ఆగస్టు 6: తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 8న సమ్మె చేయనున్నట్లు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు హుస్సేన్ తెలిపారు. అందుకు సంబంధించిన సమ్మె నోటీసును ఎంపీవో కైసర్‌కు మంగళవారం అందజేసినట్లు చెప్పారు.

ముదిగొండ, ఆగస్టు 6: ముదిగొండ మండల పంచాయతీ కార్మికులు కూడా మండల పరిషత్ సూపరింటెండెంట్ భాస్కర్‌కు మంగళవారం సమ్మె నోటీసు అందించారు. సహకరించాలని కోరారు.

సత్తుపల్లి ఎంఈవోగా 'చలంచర్ల'

సత్తుపల్లి, ఆగస్టు 6: సత్తుపల్లి ఎంఈవోగా చలంచర్ల వెంకటేశ్వరరావుకు బాధ్యతలు అప్పగించారు. వేంసూరు ఎంఈవోగా పనిచేస్తున్న వెంకటేశ్వరరావుకు సత్తుపల్లి ఎంఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే ఆయన వేంసూరు, పెనుబల్లి మండలాల బాధ్యతలనూ పర్యవేక్షిస్తున్నారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

చింతకాని, ఆగస్టు 6: మండలంలోని నేరడ గ్రామంలో వివాహిత అదృశ్యమైన ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 3 నుంచి సదరు వివాహిత కనిపించడం లేదు. దీంతో వివాహిత భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగుల్‌మీరా మంగళవారం తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

'స్వచ్ఛదనం - పచ్చదనం'లో ప్రజాప్రతినిధులు, అధికారులు

వాటర్ ట్యాంకులను పరిశీలిస్తున్న కేఎంసీ కమిషనర్ అభిషేక్

ఖమ్మం/ మధిర/ కూసుమంచి/ పెనుబల్లి, ఆగస్టు 6: ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజాప్రతినిధులు, అధికారులు సూచించారు. వాటర్ ట్యాంకులు, ఇతర ప్రదేశాల్లో నీళ్లు ఎక్కువకాలం నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛదనం – పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా రెండో రోజు మంగళవారం జిల్లాలోని అన్ని పట్టణాలు, మండలాల్లో వాటర్ ట్యాంకులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రజలందరూ తమ ఇళ్ల పరిసరాల్లో నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.

తాగునీరు కలుషితం కానీయొద్దు

తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్.. అధికారులకు సూచించారు. 'స్వచ్ఛదనం – పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరంలో మంగళవారం పర్యటించిన ఆయన.. ఎక్కడైనా తాగునీటి పైపులు పగిలితే వెంటనే రిపేర్ చేసి నీటిని విడుదల చేయాలని సూచించారు. నగరంలోని 25 డివిజన్‌లో కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ డివిజన్ సమస్యలను కమిషనర్‌కు వివరించారు.

స్కూల్ అడ్మిషన్ పేరుతో వచ్చి టోకరా

తహసీల్దార్‌నని, డీఈవో అల్లుడినని చెప్పి బురిడీ..

రఘునాథపాలెం, ఆగస్టు 6: తహసీల్దార్ పేరుతో కుమార్తె స్కూల్ అడ్మిషన్‌కు వచ్చిన ఓ వ్యక్తి మాయమాటలు చెప్పి డబ్బులతో ఉడాయించాడు. ఈ ఘటన ఖమ్మం పాండురంగాపురం లావణ్య ఒలింపియాడ్ స్కూల్లో మంగళవారం చోటుచేసుకుంది. తాను రఘునాథపాలెం తహసీల్దార్‌నని, డీఈవోకి అల్లుడినని పరిచయం చేసుకున్న ఓ వ్యక్తి తన కుమార్తె అడ్మిషన్ కోసమంటూ మంగళవారం లావణ్య ఒలింపియాడ్ స్కూల్‌కు వచ్చాడు. పేరు నమోదు చేయించుకున్న తర్వాత అడ్మిషన్ ఫీజుగా రూ.15 వేలు చెల్లించే విషయంలో తన ఫోన్ నుంచి మరో వ్యక్తికి కాల్ చేశాడు. స్కూల్ నెంబర్‌కు ఆన్‌లైన్‌లో ఫీజు పంపాలని ఆదేశించాడు. అదనంగా రూ.3 వేలు ఆన్‌లైన్ చేయాలని, తాను క్యాష్ రూపంలో తీసుకుంటానని చెప్పాడు. దీంతో స్కూల్ యజమాని దేవేంద్రనాథ్ ఆ రూ.3 వేల నగదును అతడికి ఇచ్చాడు. ఆ నగదును తీసుకున్న సదరు వ్యక్తి.. తాను ఆఫీస్‌లో బయోమెట్రిక్ వేయాలని, తాను చెప్పిన వ్యక్తి మీకు ఫోన్‌పే చేస్తాడని హడావుడి చేసి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. తీరా ఫోన్‌పే ద్వారా నగదు రాకపోవడంతో సదరు స్కూల్ సిబ్బంది.. అడ్మిషన్ పేపర్‌లోని ఫోన్ నెంబర్ కాల్ చేశారు. ఆ నెంబర్ స్విచ్ ఆఫ్ రావడంతో తాము మోసపోయామని భావించి పోలీసులను ఆశ్రయించారు. ఈ విషయాన్ని పాఠశాలల సంఘానికి తెలియజేయగా అప్పటికే సదరు వ్యక్తి మరో రెండు స్కూళ్లలో ఇదే తరహా డబ్బులతో ఉడాయించినట్లు తెలుసుకున్నారు.

'రియల్' స్వార్థం.. రైతన్నకు శాపం..

పొలాల్లో వరద నీరు నిలవడంతో మునిగిన పంటలు

రఘునాథపాలెం, ఆగస్టు 6: రియల్ ఎస్టేట్ వ్యాపారుల స్వార్థం.. రైతన్నలకు శాపంగా పరిణమించిన ఘటన రఘునాథపాలెం మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రమైన రఘునాథపాలెంలో శ్రీజయ విలాసిని వెంచర్‌ను ఏర్పాటుచేసిన నిర్వాహకులు.. దాని చుట్టూ ప్రహారీగా ప్రీకాస్ట్ వాల్‌ను నిర్మించారు. రెండురోజులుగా కురిసిన భారీ వర్షానికి వచ్చిన వరద.. ఎగువ పొలాల నుంచి దిగువకు ప్రవహించింది. అక్కడి ఈ వెంచర్ ప్రీకాస్ట్ వాల్.. భూమికి సమాంతరంగా నిర్మించి ఉండడంతో ఎగువ నుంచి వచ్చిన వరదంతా ఆ వాల్‌ను దాటి దిగువకు వెళ్లలేక అక్కడే నిలిచిపోయింది. వర్షం కారణంగా కొనసాగిన వరద మరింత ఎక్కువ కావడంతో ఆ వెంచర్ ఎగువన ఉన్న పొలాల్లోని పంటలన్నీ నీటమునిగాయి. చెరువులను తలపించాయి. వర్షం తెరిపి ఇవ్వడంతో మంగళవారం ఉదయం పొలాలకు వద్ద వెళ్లి చూసిన రైతులకు వారి పత్తి, వరి పంటలు నీట మునిగి కన్పించాయి. ఆ పంటలను కాపాడుకునేందుకు వారు శత విధాలా ప్రయత్నించినా వరద నీళ్లు దిగువకు వెళ్లే మార్గం లేకపోయింది. దీంతో వారు వెంచర్ నిర్వాహకుడిగా ఫోన్ చేసి విషయాన్ని తెలియజేశారు. అయితే తాను ఘటనా స్థలానికి వచ్చి నీళ్లు తొలించేందుకు చర్యలు తీసుకుంటానని ఆ నిర్వాహకుడు చెప్పాడు. రెండు రోజులుగా పంటలు వరదలో ఉండి దెబ్బతిన్నందుకు పరిహారం గురించి ప్రశ్నిస్తే.. 'వరుణ దేవుడిని అడగండి' అంటూ సెలవుచ్చాడు. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఏసీ

వైరా టౌన్/ రఘునాథపాలెం, ఆగస్టు 6: ఈ నెల 15న వైరా నియోజకవర్గ కేంద్రంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు సదస్సు బహిరంగ సభా ఏర్పాట్లను అదనపు కలెక్టర్ (ఏసీ) మధుసూదన్‌నాయక్ మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ తదితరులు ఉన్నారు.

రేషన్‌షాపుల తనిఖీ: ఖమ్మంఅర్బన్‌లోని పలు రేషన్‌షాపులను అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగరంలోని 1, 2, 3, 50 షాపులను తనిఖీ చేసిన ఆయన.. స్టాక్ రిజిస్టర్, షాపు స్టాక్ బోర్డు నిర్వహణ, నిల్వలను పరిశీలించారు. గిర్దావర్ రమేశ్ పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం ఎస్‌వోగా విజయనిర్మల

తిరుమలాయపాలెం, ఆగస్టు 6: మండల ప్రత్యేకధికారిగా డీఏవో విజయనిర్మల మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీపీ పదవీకాలం పూర్తికావడంతో మండల ప్రత్యేకాధికారిగా ఆమె నియమితులైన విషయం విదితమే. ఈ మేరకు మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆమె చార్జ్ తీసుకున్నారు.

వేంసూరు ప్రత్యేక అధికారిగా హుస్సేన్

వేంసూరు, ఆగస్టు 6: వేంసూరు మండల ప్రత్యేక అధికారిగా జిల్లా ఆడిట్ అధికారి భూక్యా హుస్సేన్‌నాయక్ మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

తిరుమలాయపాలెం ఎస్ఐగా జగదీశ్

తిరుమలాయపాలెం, ఆగస్టు 6: తిరుమలాయపాలెం ఎస్ఐగా కూచిపూడి జగదీశ్ నియమితులయ్యారు. ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేసిన గిరిధర్‌రెడ్డి మహబూబాబాద్ జిల్లాకు బదిలీకాగా.. అదే జిల్లా తొర్రూరులో పనిచేస్తున్న జగదీశ్ తిరుమలాయపాలెం ఎస్ఐగా నియమితులయ్యారు.

ఆర్‌సీవోగా వెంకట్రామయ్యకు అదనపు బాధ్యతలు

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 6: ఖమ్మం జిల్లా మైనార్టీ గురుకుల కళాశాలల ప్రాంతీయ సమన్వయకర్తగా సత్తుపల్లి మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ కే.వెంకట్రామయ్య నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ కాలేజేస్ కార్యదర్శి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

వైరాటౌన్, ఆగస్టు 6: వైరా బ్రాహ్మణపల్లికి చెందిన కేసా కోటేశ్వరి తల్లి మరణించగా దహన సంస్కారాల నిమిత్తం గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షుడు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ డాక్టర్ హరిత ఆర్థిక సహాయంతో రూ.5 వేలు అందజేశారు.

ఐదు మండలాల్లో ఆడిట్ నిర్వహణ

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 6: స్టేట్ ఆడిట్ బృందం జిల్లాలోని ఐదు మండలాలకు సంబంధించి ఖమ్మంరూరల్ ఎంఆర్‌సీలో మంగళవారం పాఠశాల గ్రాంట్స్‌పై ఆడిట్ నిర్వహించారు. ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి, ముదిగొండ మండలాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు తమ పా